మీ వార్త మాకు పంపండి: 92949 92992

21.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 94

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ ▶ www.telanganacapitalnews.com

పేజీలు 04





## అయ్యోరుకుంట పరిస్థితి ఏంటి..?

- అధికారులు సర్వే చేసి చేతులు దులుపుకున్నారా..?
- భూమి విషయంలో స్పందించని ఎమ్మార్వో
- ఆ కార్యాలయంలో ఏం జరుగుతున్నట్లు..!

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)**

అయ్యోరుకుంట పరిస్థితి అంతే సంగతా...? ప్రభుత్వ భూమి కాపాడడంలో అధికారుల మౌనవ్రతం ఎందుకు....? డిజిటల్ సర్వే చేసి చేతులు దులుపుకున్నారా....? లేక సర్వే పేరుతో చేతులు తడుపుకుంటున్నారా....? ఇప్పుడు ఇరు గ్రామాలలో గ్రామస్తుల ప్రతి నోట ఇదే మాట వినిపిస్తున్నది. గుండి రెవెన్యూ పరిధిలోని అయ్యోరుకుంట నాటి నుండి ప్రభుత్వ భూమి అని అందరికీ జగమెరిగిన సత్యమే....! ఆ భూమిని కాపాడడంలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు రీల్ సినిమాలాగా ఎందుకు సాగదీస్తున్నారని మండి పడుతున్నారు. లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమి ఇప్పుడు కబ్జాదారుల చేతుల్లోకి వెళుతుంటే ఎమ్మార్వో ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రజలు పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడి భావితరాలకు అందించాల్సిన అధికారులు ఇట్టి భూమి విషయంలో రీల్ సినిమా చూపుతున్నారని కొందరు బహిరంగం గానే చర్చించుకుంటున్నారు.

మిగతా 2



## విద్యార్థిని చితకబాదిన టీచర్?

- చేయి విరిగిందని తల్లిదండ్రుల ఆవేదన
- రామడుగులో ఆలస్యంగా వెలుగులోకి..!
- పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్న తల్లిదండ్రులు

2

## గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయి

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయన్నారు.



2

# అయ్యోరుకుంట పరిస్థితి ఏంటి..?

- అధికారులు సర్వే చేసి చేతులు దులుపుకున్నారా..?
- భూమి విషయంలో స్పందించని ఎమ్మార్వో
- ఆ కార్యాలయంలో ఏం జరుగుతున్నట్లు..!

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** అయ్యోరు కుంట పరిస్థితి అంతే సంగతా...? ప్రభుత్వ భూమి కాపాడడంలో అధికారుల మౌనవ్రతం ఎందుకు....? డిజిటల్ సర్వే చేసి చేతులు దులుపుకున్నారా....? లేక సర్వే పేరుతో చేతులు తడుపుకుంటున్నారా....? ఇప్పుడు ఇరు గ్రామాలలో గ్రామస్తుల ప్రతి నోట ఇదే మాట వినిపిస్తున్నది. గుండి రెవెన్యూ పరిధిలోని అయ్యోరుకుంట నాటి నుండి ప్రభుత్వ భూమి అని అందరికీ జగమెరిగిన సత్యమే....! ఆ భూమిని కాపాడడంలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు రీల్ సినిమాలాగా ఎందుకు సాగదీస్తున్నారని మండి పడుతున్నారు. లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమి ఇప్పుడు కబ్జాదారుల చేతుల్లోకి వెళుతుంటే ఎమ్మార్వో ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రజలు పత్రికా ముఖంగా ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడి భావితరాలకు అందించాల్సిన అధికారులు ఇట్టి భూమి విషయంలో రీల్ సినిమా చూపుతున్నారని కొందరు బహిరంగం గానే చర్చించుకుంటున్నారు.

**అధికారులు సర్వే చేసి చేతులు దులుపుకున్నారా..?**

రామడుగు మండలం గుండి రెవెన్యూ పరిధిలోనీ సర్వే నంబర్ 21లో అయ్యోరుకుంటకు సంబంధించిన భూమి ప్రైవేట్ వ్యక్తుల పాలు అయిందని గత కొద్ది రోజుల క్రితం పలు పత్రికల్లో కథనాలు ప్రచురించగా దీనిపై ఎమ్మార్వో స్పందించినట్లుగానే కొందరికి నోటీసులు ఇచ్చి జులై 3 బుధవారం రోజున ప్రభుత్వ సర్వేయర్ తో డిజిటల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అదే రోజు సర్వేయర్ ను వివరణ కోరగా ఎమ్మార్వో ఆదేశాల మేరకు మోకా మీదికి వచ్చి సర్వే చేశామని సర్వే రిపోర్ట్ లు ఎమ్మార్వో కు ఒకటి రెండు రోజులలో అప్పచెప్పుతామని సమాధానం చెప్పారు. దీనిపై రామడుగు మండల పాత్రికేయులు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంకు చేరుకొని ఎమ్మార్వోను ఖస్రా పహాని కార్యాలయంలో అందుబాటులో ఉన్నదా అని వివరణ కోరగా అట్టి పహాని లేదని,ఇప్పటికే పలువురికి నోటీసులు ఇచ్చామని జూన్ 10వ తేదీన అట్టి అయ్యోరుకుంటకు సంబంధించిన పూర్తి వివరాలు పత్రికాముఖంగా తెలియజేస్తామని బదులిచ్చారు. ఎమ్మార్వో సమాధానం చెప్పి వారం రోజులు గడుస్తున్నది. భూమి విషయంలో వివరణ కై ఎమ్మార్వో కు ఫోన్ చేయగా స్పందించకపోవడం పట్ల అసలు ఆ కార్యాలయంలో ఏం జరుగుతుందని ప్రభుత్వ భూములను కాపాడడంలో ఎమ్మార్వో, సంబంధిత సిబ్బంది విఫలమయ్యారని వాదనలు ఇరు గ్రామాల ప్రజల వద్ద నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తులో గోపాల్ రావు పేట మండలం గా ఏర్పాటు అయితే ఇట్టి 21 సర్వే నంబర్ లోని 34 గుంటల భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటయితే గోపాల్ రావు పేట గుండి గ్రామస్తులకు ప్రధాన కూడలిగా ఏర్పాటు అవుతుందని కొందరు పత్రికా ముఖంగా చెబుతున్నారు. మరి ఇప్పటికైనా ఇట్టి భూమి విషయంలో ఆర్డీవో, కలెక్టర్ దృష్టి సారించి భావితరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను కాపాడాలని ఇరు గ్రామస్తులు ముక్తకంఠంతో అధికారులను వేడుకుంటున్నారు.





## గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయి

### బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయన్నారు. కేసీఆర్ సమున్నత సంకల్పం జై కొడుతోంది జల హారతి పడుతోందని పేర్కొన్నారు. లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృధా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం.. మొక్కవోని దీక్షతో నిలబడిందన్నారు. కొండంత బలాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా..దశాబ్దాలుగా దగాపడ్డ.. ఈ తెలంగాణ నేలకు ఇప్పటికీ.. ఎప్పటికీ.. మేడిగడ్డే మన రైతుల కష్టాలు తీర్చే 'మేటి'గడ్డ అన్నారు. కాళేశ్వరమే కరువును పారదోలే 'కల్పతరువు' అని తెలిపారు. బురద రాజకీయాలను భూస్థాపితం చేసిన ఈ మానవ నిర్మిత అద్భుతానికి. కేసీఆర్ సర్‌కు తెలంగాణ సమాజం పక్షాన మరోసారి సెల్యూట్' అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్. ఈ సందర్భంగా గోదావరిలో వరదకు సంబంధించిన వీడియోను సైతం జత చేశారు.

## విద్యార్థిని చితకబాదిన టీచర్..?

- చేయి విరిగిందని తల్లిదండ్రుల ఆవేదన
- రామడుగులో ఆలస్యంగా వెలుగులోకి..!
- పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్న తల్లిదండ్రులు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** విద్యార్థిపై ఉపాధ్యాయుడి పైశాచికత్వం విద్యార్థి చేయి విరిగినంత పనైంది. రామడుగు మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామడుగు మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిపై ఆ పాఠశాల టీచర్ తన పైశాచికత్వాన్ని తీర్చుకునేందుకుగాను విద్యార్థిని ఇష్టానుసారంగా కొట్టడంతో ఆ విద్యార్థికి చేయి విరిగింది. విషయాన్ని బయటకు పొక్కకుండా ఆ పాఠశాల యాజమాన్యం చికిత్స కోసం విద్యార్థిని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని బయటకు చెప్పకూడదని ఉపాధ్యాయులకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. గతంలోనూ ఆ పాఠశాలపై పలు పెద్ద ఆరోపణలు సైతం ఉన్నాయి. మరి దీనిపై ఇప్పటికి కూడా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలకు పంపాలంటే భయపడుతున్నారు. విద్యార్థులను చదివించే తీరు ఇదేన అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మరి ఆ పాఠశాలపై ఆరోపణల మీద ఆరోపణలు వినిపిస్తున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యాశాఖ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆ పాఠశాల తీరును చూస్తే కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలలపై ఎన్ని కథనాలు రాసిన అధికారులు స్పందించకపోవడం పట్ల విస్మయం కలుగుతుంది. పాఠశాలలో విద్యాబుద్ధులు చెప్పాల్సిన టీచర్ ఈ విధంగా వ్యవహరించడం పట్ల ఆ పాఠశాల తీరుపై తల్లిదండ్రులు విరుచుకుపడుతున్నారు. మరి ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




## మండేపల్లి పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ తంగళ్లపల్లి:** మండేపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎలిమినేటి రమేష్ కుమార్, మండల విద్యాధికారి దూస రఘుపతి , జిల్లా కో ఆర్డినేటర్ సతీష్ కుమార్ గార్లతో కలిసి సందర్శించారు. పాఠశాలలో ప్రతి నెల మూడవ శనివారం జరిగే తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశము(పి.టి.ఎం) నకు హాజరైనారు. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రగతిని గూర్చి చర్చించారు. విద్యార్థుల స్థాయిని పరీక్షించారు. విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో వండే బియ్యాన్ని పరిశీలించారు. వర్షాకాలం కావున వంట వండేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మధ్యాహ్న భోజనం వండే వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుండెల్లి ఆరాధన,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డి ఉత్తమ రక్తదాత అవార్డు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 11వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ వైశ్య బాలుర హాస్టల్లో ఏర్పాటు చేసిన ఉత్తమ రక్తదాతల అవార్డ్ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,తెలంగాణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ తెలంగాణ మాజీ టూరిజం చైర్మన్ శ్రీనివాస్ గుప్తా,సేవదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నీల బాలు టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డిని మెడల్, షాలువతో సత్కరించి ఉత్తమ రక్తదాత అవార్డును అందించారు. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డిని పలువురు అభినందించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీత నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా 8,9,10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , గణితం, బౌతిక శాస్త్రాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలని ఆదేశించారు. ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని,9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండే పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయిని,ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ముందస్తు సమాచారం లేకుండా, సెలవు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాధ్యాయుల పై చర్యలకు జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలోని సీనియర్ న్యాయవాది బొంపెల్లి రవీందర్ రావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం లోని కార్మికవాడ అయిన సుందరయ్యనగర్ లోని పాఠశాలలోని విద్యార్థుల కు ఉచితంగా టై, బెల్టులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి సమాజంలో ముందుకు ఎదగాలని అన్నారు. విద్యా వల్లే సమాజం ముందుకు వెళుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి సమాజ సేవ కోసం దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందే పద్మ, ఉపాధ్యాయురాలు లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన ఓరుగంటి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ ఆహార భద్రత కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ముఖ్యమంత్రి గారిని సత్కరించారు.ఆనంద్ వెంట ఆహార భద్రత కమీషన్ బృందం ముఖ్యమంత్రిని కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆహార భద్రత చట్టం అమలు అవుతున్న తీరును ముఖ్యమంత్రితో చర్చించారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నా యని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారి కి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబా టులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చే యడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చే స్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిం డర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత వి ద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కు టుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచి త విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక




పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాల న సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట డి.పి.అర్. ఓ. వంగరి శ్రీధర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## శుభోదయ పాఠశాలలో హరితహారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమన్ని కార్యక్రమాన్ని జులై 3, 2015 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, హరితహారమునకు తెలుగులో అర్థము పచ్చని దండ అని తెలిపారు.24 శాతం అడవుల శాతాన్ని 33 శాతంగా పెంచడమే ఈ కార ్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని,చెట్లను పెంచ డం మూలంగా వర్షాలు బాగా కురుస్తాయని, చెట్లు కార్బన్డయాక్సైడ్ తీసుకుని మనకు కావాల్సిన ఆక్సిజన్ను ఇస్తాయని విద్యార్థులకు తెలిపారు.వాహనాల పొగ నుండి వెలువడు కార్బన్ మోనాక్సైను తీసుకొని చెట్లు ఆక్సిజన్ ఇస్తాయని చెట్లను నరకకుండా మానవ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్లాంటే ట్రీ ప్లాంటే లైఫ్ ప్లాంటే ట్రీ



సేవ్ ఎన్విరాన్మెంట్ సేవ్ ఎ నేచర్ అని పిల్లలు స్లొగన్స్ ఇవ్వడం ఇచ్చారు.కరోనా వ్యాధి ప్రబలినప్పుడు అప్పుడు ఆక్సిజన్ కొరత ఏర్పడే చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరియారాని కాబట్టి అటువంటిది పునరావృతం కాకుండా మళ్లీ అందరూ కూడా చెట్లు నాటి మానవ మనుడకు ముప్పుకు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలతా రెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, సందీప్, వాణి, సరిత, కీర్తన, సౌజన్య సౌమ్య, వనిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంత కుంట:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి ఇప్పటి వరకు సాంకేతిక కారణాల వల్ల పెండింగ్ లో ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంగా వేలాది మంది రైతుల రుణాలు సాంకేతిక కారణాల వల్ల పంట రుణాలు మాఫీ కాక రైతులు అరిగోస పడుతన్నారని సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలోపు చేసిన రుణాల్లో కూడా వేలాది మంది రైతులకు రుణాలు మాఫీ కాలేదని చెబుతున్నారు, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలంలోని వన్నారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కరీంనగర్ వాస్తవ్యుడైన గాజుల శ్రీనివాస్ పాఠశాలలోని విద్యార్థులకు 250 నోట్ బుక్స్ ను తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసిన శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు కూడా మంచి చదువును అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని హరీష్ విద్యార్థులను కోరారు. కార్యక్రమం లో పెద్ది నవిత, మాజీ ఉపసర్పంచ్ లు ఓం ప్రకాష్ , గుత్తూరి శ్రీనివాస్, రేండ్ల మల్లేశం, భరత్ తల్లిదండ్రుల పాల్గొన్నారు.



## ఇన్సురెన్స్ సేవలు వినియోగించుకోవాలి

### ప్యాక్స్ ఛైర్మన్ తన్నీరు శరత్ రావు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** కెడిసిసి బ్యాంక్ బెజ్జంకి శాఖలో ఖాతాదారులరుగా ఉన్న వి.సుమలత మరణించినందున వారికి పీఎంజేజేబివై స్కీమ్ ద్వారా నామిని కి 2,00,000 రుపాయలు ఇన్సురెన్స్ డబ్బులు మంజూరు అయినవి ఆ మొత్తంను బెజ్జంకి ప్యాక్స్ చెర్మన్ తన్నీరు శరత్ రావు శనివారం తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. శరత్ రావ్ మట్లాడుతూ ప్రతి ఒక్క ఖాతాదారుడు ఇన్సురెన్స్ సేవలు వినియోగించుకొవాలని కోరారు అలాగే ప్రాధమిక వ్యవసాయ సంఘం నందు 186 రైతులకు 1,17,66,963 ఋణ మాఫీ పొందారు అని తెలిపారు. ఈ కార్యక్రంలో వైస్ చెర్మన్ బండి రమేష్,డైరెక్టర్లు బెజ్జంకి నరేష్ బాబు,ఎలుకంటి తిరుపతి రెడ్డి,బ్యాంకు మేనేజర్ ప్రవీణ్,సుపర్ వైజర్ దుర్గం,సంఘం సిఇఓ శ్రీనివాస్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## జోరు వానలో ఉపాధ్యాయుల నిరసన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో శనివారం భోజన విరామ సమయంలో జీతాల కోసం ఉపాధ్యాయులు ప్లకార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20వ తారీకు వచ్చినప్పుడుకి ఇంతవరకు జీతాలు రాలేదని ప్రతి నెల ఈ విధంగానే జరుగుతుందని, దీనివలన బ్యాంకు ఈఎంఐ,పిల్లల ఫీజులు,పాల బిల్లు,నీళ్ల బిల్లు, ఇంటి అద్దె, చెల్లించలేక కుటుంబ ఆర్థిక పరిస్థితి చితికి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విప్ శ్రీనివాస్‌కు ఆత్మీయ సత్కారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంభీరావుపేట:** మండల కేంద్రంలో గంభీరావుపేట మండలం మున్నూరు కాపు సంఘం పటేల్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఆది శ్రీనివాస్ తో పాటు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కె కె మహేందర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.



# కరీంనగర్‌కు ఐఐఐటీ మంజూరు చేయాలి

- విభజన హామీల అమలుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కేంద్ర ప్రభుత్వం 23న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణకి రావాల్సిన విభజన హామీలు అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్రం పై ఒత్తిడి తేవాలని, విభజన హామీ చట్టం ప్రకారం కరీంనగర్‌లో ఐఐఐటీ ఏర్పాటు చేయాలని విభజన హామీ చట్టంలో ఉన్న పది సంవత్సరాలు అయిన ఇప్పటికీ కరీంనగర్‌లో ఐఐఐటీ ఏర్పాటు కాలేదని, కరీంనగర్ జిల్లాకి రావాల్సిన ట్రిపుల్ ఐటీ గతంలో కర్ణాటక రాయచూరుకి మంజూరు చేశారని, ఈ బడ్జెట్ లో కరీంనగర్ లో ఐఐఐటీ మంజూరు చేయాలని, గతంలో కరీంనగర్



జిల్లాకు సైన్స్ సెంటర్, స్థలం కూడా మంజూరు అయిన నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, శాతవాహన యూనివర్సిటీ కి న్యాక్ గుర్తింపు లేదని, శాతవాహన యూనివర్సిటీ కి 200కోట్ల నిధులు తీసుకురావాలని, పార్లమెంట్ పరిధిలో స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థి, నిరుద్యోగ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు స్థానికంగా దక్కేలా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు, చిన్న, పెద్ద తరహా కంపెనీలు, పరిశ్రమలు కరీంనగర్ లో పార్లమెంటు పరిధిలో ఏర్పాటు అయ్యేలా బడ్జెట్ కేటాయింపుల్లో మంజూరు అయ్యేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని, తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఐఐటీ, ఐఐఎం లాంటి అనేక ఉన్నత విద్యాసంస్థల కేటాయింపులు చేయాలని విభజన హామీ చట్టం చెప్పిన ఇప్పటికీ అమలు కాలేదని విభజన హామీల అమలు జరిగేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని,కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యకు 10శాతం నిధులు కేటాయించాలని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ విద్యార్థి,యువతకు న్యాయం చేయాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉపాధికి బడ్జెట్‌లో రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ఈ నెల 22 నుండి జరిగే కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో ఉపాధిహామీ కూలీలకు 2.50 లక్షల కోట్ల నిధులను బడ్జెట్లో కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు. శనివారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో బికేయంయు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం 87 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించారని దాని వల్ల జాబ్ కార్డు కలిగిన కూలీలందరికి పని కలుగలేదని కొంత మందికి ఉపాధి హామీ పని దొరికింది ని బడ్జెట్లో కోత పెట్టడం వల్ల లక్షలాది మంది కూలీలకు పనికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు పాటు ఉపాధి కూలీల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని గత ఏడాది కంటే తక్కువ కేటాయింపులు చేయకుండా రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపులు చేయాలని అన్నారు.ఉపాధిహామీ పథకం లక్ష్యం నెరవేరాలంటే దేశంలో జాబ్ కార్డు ఉన్న ఉపాధి కూలీలందరికి పని కల్పించడానికి 2. 50 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరము వుతుందని నిపుణులు చెప్పిన కేంద్రం బెకారతు చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల ఈ ఏడాది 1/3 వంతు ఉపాధి కూలీలు పనికి దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందని,కేంద్ర ప్రభుత్వం పని కట్టుకొని బడ్జెట్లో నిధుల కేటాయింపులలో కోత పెడుతూ ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపకుండా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందని అన్నారు..ప్రజా పంపిణీ, విద్య, వైద్యం, గృహ నిర్మాణం,ఉపాధిహామీ తదితర పథకాలకు బడ్జెట్లో సరైన నిధులు కేటాయించకుండా తాను కార్పొరేట్ పక్ష పాతినని నరేంద్రమోదీ మరొక సారి రుజువు చేసుకున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ఉపాధి కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్లో కేటాయింపులు జరుగాలని సృజన్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బోయిన అశోక్ నాయకులు నల్లగొండ శ్రీనివాస్,పీచు మల్లారెడ్డి,పురేళ్ళ వెంకటయ్య,మహంకాళి రాములు, తదితరులు పాల్గొన్నారు.